ఉమ్మడి జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు

జిల్లా	ప్రాంతం	ఉష్ణోగ్రత (డిగ్రీల్లో)
వికారాబాద్	బంట్వారం	8.1
రంగారెడ్డి	ఇబ్రహీంపట్నం	8.2
మేడ్చల్	మూడుచింతలపల్లి	10.5





పెరిగిన కుల దురహంకార హత్యలు

- నిందితులను శిక్షించాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

షాద్‌నగర్‌రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): పోలీసులు చూపుతున్న నిర్లక్ష్యం వల్లే రాష్ట్రంలో కులదురహంకార హత్యలు జరుగుతున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఆరోపించారు. కులోన్మాద హత్యకు గురైన ఫరూఖ్‌నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఎర్ర రాజశేఖర్ కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు రాష్ట్రంలో 142 కులోన్మాద హత్యలు జరిగాయని తెలిపారు. చట్టాలను సక్రమంగా అమలు చేస్తే ఇలాంటి దారుణాలు జరగవన్నారు. కుల దురహంకారంతో మనుషులు మృగాలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజశేఖర్ హత్య అత్యంత హేయమైందన్నారు. కొమరం భీం జిల్లాలో కోడలును చంపడం, షాద్‌నగర్‌లో అన్నను చంపడం దారుణమన్నారు. మేజర్లు అయిన వారు పెళ్లి చేసుకుంటే వారికి రక్షణ కల్పించాలని అన్నారు. మృతుడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రూ 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు.

భార్య బతకదని.. భర్త ఆత్మహత్య

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ భార్య మృతి 7

హైదరాబాద్ మహానగరాన్ని విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఆర్ఆర్ఆర్, ఔటర్ రింగు రోడ్డును అనుసంధానం చేసే రేడియల్ రోడ్ల నిర్మాణంపై ప్రధానంగా దృష్టి సారించింది. ఇటీవలే రావిర్యాల ఔటర్ జంక్షన్ నుంచి ఆమనగల్లు వరకు నిర్మించే గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు టెండర్లు పిలిచిన సంగతి తెలిసిందే. తాజాగా మరో రోడ్డు నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది. కొత్వాల్‌గూడ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుంచి పరిగి మండలం చిట్యాల వరకు 51.4కి.మీ రోడ్డు నిర్మాణానికి హెచ్ఎండీఏ బహిరంగ ప్రకటన విడుదల చేసింది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లోని ఆరు మండలాల పరిధిలోని 25 గ్రామాలను కలుపుతూ ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపింది.



వడివడిగా..

- మరో రేడియల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ నిర్ణయం
- కొత్వాల్‌గూడ నుంచి పరిగి(చిట్యాల) వరకు 51.4 కి.మీ.
- ఔటర్ రింగు రోడ్డు నుంచి ఆర్ఆర్ఆర్‌కు అనుసంధానం
- 100మీ. రోడ్డు నిర్మాణానికి హెచ్ఎండీఏ బహిరంగ ప్రకటన
- 6 మండలాల పరిధిలో 25 గ్రామాల్లో భూసేకరణ
- వికారాబాద్ జిల్లాకు మహర్దశ
- ఈ నెలఖరులోగా అభ్యంతరాల స్వీకరణ

భూసేకరణపై స్థానికుల్లో అలజడి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి): కొత్తగా నిర్మించనున్న రీజినల్ రింగురోడ్డును ఔటర్ రింగురోడ్డుకు అనుసంధానం చేస్తూ నగరం నలువైపులా 11 రేడియల్ రోడ్లు నిర్మిస్తామని ఇంతకు ముందు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఇటీవల రావిర్యాల ఔటర్ రింగురోడ్డు జంక్షన్ నుంచి కొత్తగా నిర్మించే భారత్ ఫ్యూచర్ సిటీ మీదుగా ఆమనగల్లు వరకు 100 మీటర్ల వెడల్పులతో గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు నోటిఫికేషన్ జారీచేసి టెండర్లు కూడా పిలిచిన విషయం తెలిసిందే. తాజాగా ఔటర్ రింగు రోడ్డును, కొత్తగా నిర్మించే రీజినల్ రింగురోడ్డుకు అనుసంధానం చేస్తూ రెండో గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది. శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుంచి పరిగి మండలం చిట్యాల వరకు (రీజినల్ రింగురోడ్డు ఎన్‌హెచ్ 167 కలిసే ప్రాంతం) 51.4 కిలోమీటర్ల మేర 100 మీటర్ల వెడల్పుతో ఈ రోడ్డు

మిగతా 7వ పేజీలో...

గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్ల నిర్మాణం



రోడ్డు ప్రతిపాదిత గ్రామాలు

రంగారెడ్డి జిల్లా (మండలాల వారీగా..)

శంషాబాద్: కొత్వాల్‌గూడ, శంషాబాద్, అమ్మపల్లి, నర్ఖూడ, సుల్తాన్‌పల్లి, కాచారం, రాయన్నగూడ, మల్కారం, రామాజీపూర్

షాబాద్ : సోలిపేట, హయతాబాద్, పెద్దవేద, దామరపల్లి, మాచన్‌పల్లి, నాగర్‌కుంట, బోన్గిర్‌పల్లి, షాబాద్

కొందుర్గు : చుక్కంపేట, ముట్పూర్, ఉమ్మెత్యాల్

చౌదరిగూడెం: తమ్మలపల్లి

మొయినాబాద్: ఎన్కేపల్లి

వికారాబాద్ జిల్లా:

పరిగి: యాబాజీగూడ, చిట్యాల, రాపోల్



ప్రచార వాహనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చుదాం

- కలెక్టర్ నారాయణరెడ్డి

ఇబ్రహీంపట్నం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు జరగకుండా అధికారులు పర్యవేక్షించాలని, బాధ్యులెవరైనా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో సోమవారం బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమం కింద ప్రత్యేకంగా సిద్ధం చేసిన ప్రచార వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా సంక్షేమాధికారి శ్రీలత, జిల్లా బాలల సంక్షేమాధికారి ప్రవీణ్‌కుమార్, మహిళా సాధికార కేంద్రం అధికారి శ్రీకాంత్ అధికారులు పాల్గొన్నారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సమర్ధవంతంగా నిర్వహించండి

2002లో ఉన్న ఓటర్ల జాబితా ఆధారంగా నియోజకవర్గాల వారీగా ప్రస్తుత ఓటర్ల జాబితా ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ 2002లోని ఓటర్ల జాబితాలో ఎంత మంది చనిపోయారు.. ఇంకా ఎందరు ఇతర ప్రాంతాలకు వెళ్లారో తగిన విధంగా ఈఆర్వోలు, ఏవీఆర్వోలు, బీఎల్వోలు ఆయా పరిధిలోని ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలన్నారు. ప్రతీ పోలింగ్‌స్టేషన్ వారీగా ఈ ప్రక్రియను బీఎల్వో సూపర్‌వైజర్లు, వీఆర్వోలు స్వీయ పర్యవేక్షణ చేసి సరైన జాబితా సిద్ధం చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో సంగీత, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పీడీ శ్రీలత, డీపీవో సురేష్ మోహన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో బాధ్యతగా ఉండాలి

ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 22 అర్జీలు వచ్చాయి. అనంతరం అధికారులతో సమావేశమై మాట్లాడుతూ కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్ ఫ్యూచర్‌సిటీలో డిసెంబరు 8, 9 తేదీల్లో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పేమెంట్లను వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా మహిళా చెస్ ఛాంపియన్ టోర్నమెంట్‌లో గెలుపొందిన అత్తాపూర్ జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని జి.శివంశికను కలెక్టర్ అభినందించారు. అలాగే నషా ముక్త్ భారత్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.



ఇబ్రహీంపట్నంలో ర్యాలీ నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం ఇవ్వాలి

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమ

ఇబ్రహీంపట్నం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు పది వేల రూపాయల వేతనం ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వీ.రమ, అధ్యక్షురాలు స్వప్న డిమాండ్ చేశారు. రెండు రోజులపాటు జరుగనున్న మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర నాలుగవ మహాసభలు సోమవారం ఇబ్రహీంపట్నంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనాల అమలు, పని భద్రతపై ఈ మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 52,021 మంది మధ్యాహ్న భోజన పథకంలో కార్మికులు విద్యార్థులకు భోజనం వండి పెడుతున్నారని, పెరిగిన ధరలతో పోల్చితే కేటాయించిన బడ్జెట్ సరిపోవడం లేదన్నారు. వీరికి ఉద్యోగ భద్రత లేదని చాలీచాలని వేతనంతో దుర్భర జీవితం గడుపుతున్నారంటూ వారు వాపోయారు. ఈ విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఈ కార్మికులకు న్యాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ నుండి ఎస్ఆర్ గార్డెన్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ, నాయకులు శ్రీకాంత్, చంద్రమోహన్, రుద్రకుమార్, కవిత, కిషన్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ చేవెళ్ల డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

చేవెళ్ల, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి ఉద్యమంలో పీడీఎస్‌యూది చెరగని ముద్ర అని ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఖానాపురం రాజేశ్ తెలిపారు. సోమవారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో పీడీఎస్‌యూ చేవెళ్ల డివిజన్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. చేవెళ్ల డివిజన్ అధ్యక్షులుగా బొజ్జి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా మ్యాతరి అశోక్, ఉపాధ్యక్షుడిగా అజయ్, సహాయ కార్యదర్శిగా రఘుపతి, కోశాధికారిగా హరీష్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు జైపాల్, రాజు, సాయిరాం, టింకు ఉన్నారు.



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్

ఇంత నిర్లక్ష్యమా..?

- రక్షణ కంచెలు ఏర్పాటు చేయడంలో అలసత్వం
- ఇండ్లను ఆనుకొని కరెంట్ తీగలు
- తరచూ ప్రమాదాలు..
- పట్టించుకోని ట్రాన్స్‌కో అధికారులు

రోడ్డు పక్కన ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు

యాచారం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): యాచారం మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. విద్యుత్ వైర్లు యమపాశాలుగా మారాయి. అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా ట్రాన్స్‌కో అధికారులకు పట్టింపులేకుండా పోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యుత్ వైర్లు చేతికందే ఎత్తులో ఉన్నా సరిచేయడంలో చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయవద్దని నిబంధనలున్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు వాటి గురించి పట్టించుకోవడం లేదు. నజ్దిక్‌సింగారంలో రోడ్డుకు ఆనుకొని రెండు చోట్ల

మిగతా 8వ పేజీలో...



నందివనపర్తి ఉన్నత పాఠశాల సమీపంలో వేలాడుతున్న వైర్లు



విద్యుత్ వైర్లను సరిచేయాలి

గ్రామంలో డీలాగా ఉన్న ఎల్టీ, 11కేవీ వైర్లను సరిచేయాలి. ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచె లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫ్యూజ్ కాలిపోతే రైతులే వేసుకోవాల్సి వస్తుంది. ట్రాన్స్‌కో సిబ్బందికి చెబితే నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారు. ఇండ్లను ఆనుకొని ఉన్న వైర్లను వేరేచోటకు తరలించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు.

\- దెంది రాంరెడ్డి, రైతు, తమ్మలోనిగూడ



నియామక పత్రాన్ని ఇస్తున్న ఆర్.కృష్ణయ్య

బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడిగా చంద్రశేఖరప్ప

షాద్‌నగర్ అర్బన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడిగా షాద్‌నగర్‌కు చెందిన కత్తి చంద్రశేఖరప్పను నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు ఆర్.కృష్ణయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం ఆర్.కృష్ణయ్య హైదరాబాద్‌లోని తన ఆఫీసులో నియామకపత్రాన్ని ఇచ్చారు. బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని చంద్రశేఖరప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జనసేన సభ్యులు జమాల్పూర్ చందులాల్, మేకల వెంకటేష్, సుధాకర్, జి.రమేష్, టి. శంకర్, ఆంజనేయులు, జూపల్లి చంద్రశేఖర్, జె.జలజ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



బుగ్గరామలింగేశ్వరుడిని దర్శించుకుని నైవేద్యం సమర్పిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్రనేత దండెం రాంరెడ్డి



బుగ్గరామలింగేశ్వర ఆలయంలో భక్తులు

బుగ్గక్షేత్రంలో జనజాతర

చివరి కార్తీక సోమవారం కావడంతో భారీగా తరలివచ్చిన భక్తులు

మంచాల / యాచారం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): బుగ్గక్షేత్రంలో జనజాతర కొనసాగుతోంది. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో ఆలయానికి సుమారు 50వేల మంది భక్తులు తరలివచ్చి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్సవకమిటీ ప్రతినిధులు తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర నేత దండెం రాంరెడ్డి తన అనుచరులతో బుగ్గజాతరకు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే కార్తీక ఉత్సవాల లోపు బుగ్గక్షేత్రానికి వచ్చే రహదారిని డబుల్ రోడ్డుగా విస్తరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో యాచారం మండలంలోని ఓంకారేశ్వరాలయం, సిద్ధేశ్వరాలయం, నందీశ్వరాలయాల్లో భక్తులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.



షాద్‌నగర్ అర్బన్ : రామేశ్వరం ఆలయంలో...

సీసీఐ నిబంధనలను సడలించాలి

- పత్తి జిన్నింగ్ మిల్లుల నిరవధిక బంద్
- ఆగిన పత్తి కొనుగోళ్లు



మిల్లు గేటుకు నివరధిక బంద్ పోస్టర్

షాద్‌నగర్ అర్బన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) విధించిన నిబంధనలను సడలించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పత్తి జిన్నింగ్ మిల్లులు నిరవధిక బంద్‌కు పూనుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ పిలుపు మేరకు మిల్లులు బంద్ పాటించడంతో పత్తి కొనుగోళ్లు నిలిచిపోయాయి. షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పనిచేస్తున్న తొమ్మిది జిన్నింగ్ మిల్లులను సీసీఐ లీజుకు తీసుకుంది. అక్టోబరు 24న పత్తి కొనుగోళ్లను ప్రారంభించింది. పత్తి కొనుగోలు కోసం ఇటు రైతులకు, అటు జిన్నింగ్ మిల్లులకు సీసీఐ నిబంధనలను విధించింది. పత్తి విక్రయం కోసం రైతులు విధిగా కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. అంతేకాకుండా

మిగతా 8వ పేజీలో...

అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

దోమ, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై వసంతజాదవ్ సోమవారం తెలిపారు. బొంరాస్‌పేట్ మండలం నుంచి దోమకు ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను జూనియర్ కళాశాల వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.


విద్యార్థులు, పీడీని సన్మానించిన హెచ్ఎం, ఉపాధ్యాయులు

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు యాలాల విద్యార్థుల ఎంపిక

యాలాల, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): యాలాల జెడ్పీ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 15, 16 తేదీల్లో స్పోర్ట్స్‌మీట్ సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్‌లో జరిగాయి. జెడ్పీ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అండర్-14లో డిస్కస్‌త్రోలో ప్రథమ స్థానం, అండర్-17 విభాగం రన్నింగ్‌లో ద్వితీయ స్థానంలో నిలిచారు. డిస్కస్‌త్రోలో శివకుమార్, 3,000 మీటర్ల రన్నింగ్‌లో రెండో స్థానంలో నిలిచిన సాయికిరన్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా హెచ్ఎం, ఉపాధ్యాయులు విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్ధరామేశ్వర్, టీచర్లు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్,రవీంద్రనాథ్, అర్చన, భ్రమరాంబ, అరుణ పాల్గొన్నారు.

జోనల్ వాలీబాల్ పోటీల విజేత రంగారెడ్డి


వాలీబాల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన రంగారెడ్డి జిల్లా బాలికల జట్టు

మేడ్చల్ టౌన్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ పరిధి కిష్టాపూర్ వేముల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న 8వ సీనియర్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా బాలికల జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ రంగారెడ్డి, వరంగల్ జిల్లాల మధ్య జరిగింది. రంగారెడ్డి జట్టు విజేతలుగా నిలిచింది. విజేతలకు తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, కళాశాల చైర్మన్ మల్లారెడ్డి, కార్యదర్శి కృష్ణారెడ్డి బహుమతులు అందజేశారు.

వైద్య విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలి



విద్యార్థులకు వైట్ డ్రెస్‌ను అందిస్తున్న ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి

చేవెళ్ల, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త ఆలోచనలతో వృత్తి నైపుణ్యాన్ని పెంచుకునేందుకు విద్యార్థులు తపించాలని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్లలోని మహేందర్‌రెడ్డి జనరల్ కళాశాలలో ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులకు వైట్ కోట్ సెరిమని కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. వైద్య వృత్తిలో సేవాభావంతో మెలగాలని సూచించారు. ఎన్నో జన్మలు ఎత్తితే తప్ప మానవ జన్మరాదని, ఇలాంటి పరిస్థితుల్లో మానవాళికి మంచి చేయాలనే దృఢ సంకల్పం, ఆలోచన విద్యార్థులకు ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జోయారాణి, మెడికల్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ గౌరి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు, జీఎం నగేశ్, ఎంజీఎం రవిశర్మ, సీవోవో ఆజీమ్, విద్యార్థులు, అధ్యాపకులు ఉన్నారు.

బడుగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం


కందుకూరులో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో మాట్లాడుతున్న నాయకుడు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

కందుకూరు/మహేశ్వరం, నవంబరు17(ఆంధ్రజ్యోతి):రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో అట్టడుగు వర్గాల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తోందని కాంగ్రెస్ మహేశ్వరం ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. కందుకూరులో కొమ్ముగళ్ల అండాలు నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి సోమవారం ఆయన హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ ఒక్కో యూనిట్‌కు రూ.5లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కృష్ణానాయక్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, పీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి, మల్లేష్, మాజీ జెడ్పీటీసీ జంగారెడ్డి, ప్యాక్స్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎస్.పాండు, నాయకులు కె.విష్ణువర్ధన్‌రెడ్డి, యాగేందర్‌గౌడ్, ప్రశాంత్‌కుమార్, జి.ప్రభాకర్‌రెడ్డి, కె.రాణాప్రతాప్‌రెడ్డి, జగన్, అఫ్జల్‌బేగ్, శ్రీకాంత్‌రెడ్డి, జగదీశ్, చిన్న జగన్, ఢిల్లీ శ్రీధర్, ఎగ్గిడి కృష్ణ, రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, బొక్క సంజీవరెడ్డి, బొక్క భూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మహేశ్వరం మండలం నాగారం పడమటి తండా, తుక్కుగూడ మున్సిపాలిటీ బానగూడ తండాలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలకు కేఎల్లార్ హాజరయ్యారు. నాటి ప్రధాని ఇందిరాగాంధీ మొదలు నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరకు అట్టడుగు వర్గాల అభ్యున్నతికే కాంగ్రెస్ పెద్ద పీట వేస్తోందని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేదని, కాంగ్రెస్ రెండేళ్ల పాలనలోనే అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదల మన్ననలు పొందుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారులు, నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు బీసీలంతా ఏకమవ్వాలి

షాబాద్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): హక్కుల సాధనకు బీసీలంతా ఏకమవ్వాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు అన్నారు. రిజర్వేషన్ సాధన సమితి షాబాద్‌లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారంతో 37వ రోజుకు చేరింది. దీక్షలో చందన్‌వెల్లి గ్రామస్తులు పాల్గొన్నారు. రిజర్వేషన్ సాధన సమితి నాయకులు మాట్లాడుతూ.. జనాభా నిష్పత్తి ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించి, ఉద్యోగ, ఉపాధి, రాజకీయాల్లో అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్, రాజేందర్‌గౌడ్, వెంకట్‌యాదవ్, రమేష్‌యాదవ్, నర్సింహులు, చంద్రయ్య, రాము, గౌరీశ్వర్, శ్రీకరప్ప, పర్షవేది, గణేష్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, నారాయణ, గోపాల్, రాంచంద్రయ్య, రాజమల్లు పాల్గొన్నారు.


రిలే నిరాహార దీక్షలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు

వడివడిగా..

(ఐదో పేజీ తరువాయి)

నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసిన హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) దీనిపై బహిరంగ ప్రకటన విడుదల చేసింది. ఈ రోడ్డు నిర్మాణంతో వికారాబాద్ జిల్లాకు అభివృద్ధిలో మహర్దశ పట్టనుంది.

పారిశ్రామికంగా ఉపయోగకరం

రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లోని ఆరు మండలాల పరిధిలోని 25 గ్రామాలను కలుపుతూ ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపింది. 100 మీటర్ల వెడల్పుతో మొత్తం 51.4కి.మీ మేర ఇపుడు రహదారి నిర్మాణం చేపడుతున్నప్పటికీ ఇందులో మొయినాబాద్, రాజేంద్రనగర్, శంషాబాద్, షాబాద్ మండల పరిధిలోని సుమారు 35.5 కి.మీల రోడ్డు విస్తరణకు 2031 మాస్టర్ ప్లాన్‌లోనే రూపొందించినట్లు తెలిపింది. ఇపుడు దీన్ని రీజినల్ రింగురోడ్డు వరకు పొడిగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. ఈ గ్రామాల పరిధిలోని సర్వేనంబర్లను కూడా ప్రకటిస్తూ వీటిపై అభ్యంతరాలు ఉంటే ఈనెలాఖరులోగా తెలియపరచాలని పేర్కొంది. ఇదిలా ఉంటే ఈ రేడియల్ రోడ్ల నిర్మాణం వల్ల నగర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని భావిస్తున్నారు. నగరం అన్నివైపులా ఇలాగే అనుసంధానం చేయడం వల్ల పారిశ్రామికంగా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యకు కొంత పరిష్కారం లభిస్తుంది. రీజినల్ రింగురోడ్డును ఔటర్ రింగురోడ్డుకు అనుసంధానం చేస్తూ నగరం నలువైపులా నిర్మిస్తున్న 11 రేడియల్ రోడ్లలో ఏడు రహదారులు ఔటర్ రింగు రోడ్డు ఎగ్జిట్ల నుంచే ప్రారంభమయ్యే విధంగా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది.

స్థానికంగా ఆందోళనలు

రేడియల్ రింగురోడ్డుకు ఇప్పటికే మార్కింగ్ పనులు మొదలయ్యాయి. అయితే ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పంట పొలాల్లో మార్కింగ్ చేయడంపై స్థానికంగా కలకలం రేపుతోంది. ఇప్పుడు హెచ్ఎండీఏ బహిరంగ ప్రకటనతో ఆ 25 గ్రామాల్లో అలజడి మొదలైంది. బహిరంగ ప్రకటనలో సర్వేనంబర్లు మాత్రమే ఇవ్వడంతో ఈ సర్వే నంబర్లలో ఉన్న రైతులంతా ఆందోళన చెందుతున్నారు. మరోవైపు అక్కడక్కడ కొందరు సాధారణ ప్రజలు, ఉద్యోగులు చిన్న మొత్తాల్లో భూములు కొనుగోలు చేశారు. 200 గజాల నుంచి వేయి గజాల లోపు స్థలాలు కొన్నారు. వీరంతా ఇప్పుడు లబోదిబోమంటున్నారు. ముఖ్యంగా శంషాబాద్ మండల పరిధిలోని గ్రామాల్లో అనేక మంది ప్లాట్లు కొనుగోలు చేశారు. జీవిత కాలం సంపాదించిన సొమ్ముతో అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో భూములు కొన్న వీరందరూ ఇప్పుడు తమ పరిస్థితి ఏమిటని భయపడుతున్నారు. ఇటీవల పరిగిలో రైతులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఆ మండలంలోని కొన్ని ప్రాంతాల్లో కొంత మార్పులు చేశారు.

భార్య బతకదని ...
భర్త ఆత్మహత్య

» ఆస్పత్రిలో చికిత్స పొందుతూ భార్య మృతి


శ్రావ్య, విజయ్ (ఫైల్)

శంషాబాద్ రూరల్, నవంబర్ 17 (ఆంధ్రజ్యోతి): భార్య మరణిస్తుందనే వార్తను తట్టుకోలేక ఓ భర్త ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాదకర సంఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో సోమవారం జరిగింది. బెంగళూరుకు చెందిన విజయ్(40), శ్రావ్య(40) దంపతులు హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేస్తూ ఏడాదిగా శంషాబాద్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. చాలారోజులుగా వారికి సంతానం కలుగకపోవడంతో ఐవీఎఫ్ ద్వారా ప్రయత్నించారు. ప్రస్తుతం 8 నెలల గర్భంతో ఉన్న శ్రావ్యకు ఈ నెల 16న కడుపునొప్పి రావడంతో అత్తాపూర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన డాక్టర్లు కడుపులో ఉన్న ఇద్దరు కవల పిల్లలు మృతి చెందారని, ఆమె పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. అది విన్న విజయ్ తట్టుకోలేక ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. అటు ఆస్పత్రిలో చావుబతుకుల్లో ఉన్న శ్రావ్యను మరో ఆస్పత్రికి తీసుకెళ్లాలని డాక్టర్లు సూచించారు. అందుకోసం విజయ్‌కు ఫోన్ చేయగా స్పందించకపోవడంతో శ్రావ్యను ఆమె తల్లి మరో ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శ్రావ్య తుదిశ్వాస విడిచింది. ఆస్పత్రిలో భార్య, ఇంట్లో భర్త చనిపోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సీఐ బాలరాజు తెలిపారు.

రోడ్లకు మరమ్మతులు చేయాలి



ఆర్అండ్‌బీ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

వికారాబాద్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): జిల్లాలో గుంతలమయమైన రోడ్లను వెంటనే బాగు చేయాలని, రహదారులు, మండల, గ్రామ రోడ్లన్నింటికి మరమ్మతులు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మహిపాల్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమక్రసీ జిల్లా కార్యదర్శి మహేందర్, సీపీఐ నాయకులు గోపాల్ రెడ్డి, వై.గీత పేర్కొన్నారు. వామపక్ష పార్టీల నాయకులు సోమవారం ఆర్అండ్‌బీ జిల్లా కార్యాలయాన్ని ముట్టడించారు. వారు మాట్లాడుతూ.. నాసిరక రోడ్లతో ప్రజలు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జి పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు రోడ్ల సమస్యలను అసలే పట్టించుకోవడం లేదన్నారు. అవసరం లేని చోట్ల సీసీ రోడ్లు వేస్తూ, అత్యవసర రోడ్లను మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్, సతీశ్, అక్బర్, సుదర్శన్, లాలయ్య, నర్సిములు పాల్గొన్నారు.

కీలక అవగాహ ఒప్పందం

» కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తెలంగాణ వారసత్వ శాఖల మధ్య ఎంవోయూ


ఎంవోయూ పత్రాలతో అర్జున్‌రావు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి

కొడంగల్ రూరల్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కొడంగల్ ప్రభుత్వ డీగ్రీకళాశాల చరిత్ర విభాగం, తెలంగాణ వారసత్వ శాఖ(డిపార్టుమెంట్ ఆఫ్ హెరిటేజ్) మధ్య సోమవారం అవగాహన ఒప్పందం(ఎంవోయూ) జరిగింది. తెలంగాణ వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.అర్జున్‌రావు, డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్‌రెడ్డిలు ఈ మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్‌పై సంతకాలు చేశారు. అర్జున్‌రావు మాట్లాడుతూ.. కొడంగల్ ప్రభుత్వ డీగ్రీ కళాశాలతో అవగాహన ఒప్పందం తమకు సంతోషదాయకమని, ఈ కళాశాల విద్యార్థులు తమ శాఖ జరిపే చారిత్రక తవ్వకాలు, అధ్యయన కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులు చరిత్రకారులుగా మారే అవకాశం ఉందన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ వారసత్వ విభాగంతో తమ కళాశాల అవగాహన ఒప్పందం చేసుకోవడం కళాశాల చారిత్రక ఘట్టం అన్నారు. దీంతో అధ్యాపకులు, విద్యార్థులు, వారసత్వ విభాగ తవ్వకాలు, అధ్యయనాల్లో పాల్గొని చరిత్ర విషయ పరిజ్ఞానం పెంచుకునే అవకాశం కలుగుతుందన్నారు. విద్యార్థులు వారసత్వ శాఖ మ్యూజియాలను సందర్శించే అవకాశం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో వారసత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ బి.మల్లు, సిబ్బంది ఉన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు
సమన్వయంతో పని చేయాలి

ఇబ్రహీంపట్నం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాల నిర్మూలనకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఫలితాలు రాబట్టాలని ఇబ్రహీంపట్నం ఆర్డీవో కె.అనంతరెడ్డి అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నంలో వివిధ శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాలికలకు 18సంవత్సరాలు, బాలురకు 21సంవత్సరాలు నిండిన తర్వాతే పెళ్లి జరిపించాలని, అంతకంటే తక్కువ వయసులో వివాహం చేస్తే శిక్షార్హులవుతారని తెలిపారు. బాల్య వివాహం జరిపించినా, పాల్గొన్నా చట్టరీత్యా నేరమన్నారు. అనంతరం బాల్య వివాహ్ ముక్త్ భారత్ ప్రచార వాహనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనితారెడ్డి, ఎంపీడీవో వెంకటమ్మ, సీడీపీవో వినితాదేవి, ఎంఈవో హీర్యానాయక్, ఏపీఎం సాంబశివుడు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పల్లవి, మణెమ్మ, ఎస్సై సుమలత పాల్గొన్నారు.


ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీవో అనంతరెడ్డి

చకచకా తాండూరు రైల్వే స్టేషన్
ఆధునికీకరణ పనులు

» అమృత్ భారత్ కింద రూ.24కోట్లతో మోడర్నైజేషన్
» బ్రిటిష్ కాలం నాటి స్టేషన్
» స్టేషన్‌లో లిఫ్ట్, ఎస్కవేటర్, రోప్ వేల ఏర్పాటు
» వచ్చే మార్చి నాటికి పనులు పూర్తి


మోడల్ రైల్వే స్టేషన్ నమూనా

తాండూరు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): తాండూరులో బ్రిటిష్ కాలంలో నిర్మించిన రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ కార్యక్రమం కింద రైల్వే శాఖ ఆధునికీకరిస్తోంది. తాండూరు స్టేషన్‌తో పాటు పొరుగున ఉన్న కర్ణాటకలోని సేడం, చిత్తాపూర్ రైల్వే స్టేషన్లలో ఆధునిక సౌకర్యాలు కల్పించేలా పనులు చేపడుతున్నారు. ఇది మన రాష్ట్ర ప్రయాణికులకూ మేలు చేసే అంశం. గతంలో జైపాల్‌రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో చేవెళ్ల ఎంపీగా రైల్వే స్టేషన్ల మోడర్నైజేషన్‌కు నిధులు కేటాయించి కొన్ని పనులు చేశారు. తర్వాత వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం అమృత్ భారత్ పేరిట దేశంలోని రైల్వే స్టేషన్ల ఆధునికీకరణలో భాగంగా తాండూరు స్టేషన్‌కు రూ.24 కోట్లు కేటాయించింది. ఇప్పటికే రైల్వే స్టేషన్‌లో ఎంట్రీ బ్లాక్‌ను మార్చారు. ప్లాట్‌ఫారాంలకు లిఫ్ట్, ఎస్కవేటర్ నిర్మాణాలు పూర్తయ్యాయి. అధునాత ఆఫీసులు కట్టారు. లేటెస్ట్ టాక్నాలజీ సిగ్నల్ వ్యవస్థను రూపుదిద్దారు. విశాల పార్కింగ్ హాల్, అధునాతన సౌకర్యాలు, వసతులతో రిజర్వేషన్ కౌంటర్లు కడుతున్నారు.

వేగవంతంగా నిర్మాణాలు

ఈ పనులు 2026 మార్చి నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వచ్చే నెలలో రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారాన్ని ప్రారంభించనున్నారు. ఈ పనులను గత ఫిబ్రవరిలో రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ పరిశీలించి ఇంజినీరింగ్ విభాగ అధికారులకు సూచనలు చేశారు. అక్టోబరులో డీఆర్ఎం పర్యటించి పరిశీలించారు. గత బుధవారం సౌత్ సెంట్రల్ రైల్వేస్ డీఆర్ఎం గోపాలకృష్ణ సైతం పనులను పరిశీలించారు. నాణ్యత లోపం లేకుండా పనులు చేయాలని స్టేషన్ అధికారులకు సూచించారు. ప్రయాణికుల విశ్రాంతి భవనం, కోచ్ నంబర్ హోల్డింగ్ డిజిటల్ డిస్ప్లే ఏర్పాటు చేస్తున్నారు. స్టాల్స్‌ను, రైల్వే పోలీసుల కోసం ప్రత్యేకంగా స్టేషన్ రూమ్‌ను తీర్చిదిద్దుతున్నారు. అయితే స్థానికుల సౌకర్యార్థం జనరల్ బోగీలు పెంచాలని, లోకల్ రైళ్లను నడపాలని రైల్వే ప్రయాణికులు కోరుతున్నారు.


ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

వికారాబాద్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో 80 ఫిర్యాదులను స్వీకరించారు. పెన్షన్, వ్యవసాయం, గృహ నిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని, ఆ ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సమస్యలను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, డీఆర్వో మంగీలాల్, ఆర్డీవో వాసుచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నా భూమి ఆక్రమించి బెదిరిస్తున్నారు

» ప్రజావాణిలో కలెక్టర్‌కు వృద్ధుడి వేడుకోలు



కలెక్టర్ నారాయణరెడ్డికి ఫిర్యాదును అందజేస్తున్న కేఎస్ఎన్.రెడ్డి

ఇబ్రహీంపట్నం:ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధి మంగల్‌పల్లిలో తన భార్య సుభాషిణి పేరిట ఉన్న 13గుంటల భూమిని ఓ రియల్టర్ ఆక్రమించి గోడ నిర్మించారని, ఈ విషయమై ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కేఎస్ఎన్.రెడ్డి అనే వృద్ధుడు ప్రజావాణిలో రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి గోడు వినిపించారు. తన భార్య క్యాన్సర్ పేషెంట్ అని, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమను ఇబ్బంది పెడుతున్నారని తెలిపాడు. తన భూమిని ఆక్రమించిన రియల్టర్‌కు మధురై ఆర్థిక శాఖలో పనిచేస్తున్న ఓ ఐఏఎస్ అధికారి బంధువని, తన పరపతిని ఉపయోగించి అధికారులపై వొత్తిడి చేసి భూమి తనకు కాకుండా బెదిరిస్తున్నాడని వాపోయారు. పోలీసు, మున్సిపల్ అధికారులకు తగు ఆదేశాలు జారీచేసి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ విషయమై విచారణ జరిపించి న్యాయం చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

విద్యార్థినికి విద్యుత్ షాక్

» మంబాపూర్ జెడ్పీ పాఠశాలలో ఘటన


శ్రీవాణి


తరగతి గదిలో ఏర్పాటు చేసిన ఇన్వర్టర్ బ్యాటరీ

పెద్దేముల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): పెద్దేముల్ మండలంలోని మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినికి సోమవారం విద్యుత్ షాక్ తగిలింది. దీంతో బాలికను ఉపాధ్యాయులు వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. కోలుకున్న విద్యార్థిని తిరిగి పాఠశాలకు చేరుకోవడంతో కుటుంబ సభ్యులు ఆమెను ఇంటికి తీసుకువెళ్లారు. ఈ ఘటన వివరాల్లోకి వెళ్తే.. రుక్మాపూర్ గ్రామానికి చెందిన శ్రీవాణి మంబాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదువుతోంది. సోమవారం మధ్యాహ్న భోజనం అయ్యాక తిరిగి తరగతులు ప్రారంభం కావడంతో బయట నుంచి తరగతి గదిలోకి వెళుతుండగా డోరు పక్కనే ఉన్న ఇన్వర్టర్ బ్యాటరీకి ఆమె చెయ్యి తగిలింది. పదో తరగతి క్లాస్ రూంలో విద్యార్థులకు బోధించేందుకు ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డుకు కరెంటు సరఫరా కోసం ఇన్వర్టర్ ఏర్పాటు చేశారు. అయితే అది డోరుపక్కనే ఉండడం, దానికి సేఫ్టీ పరికరాలేవీ లేక శ్రీవాణికి కరెంటుషాక్ తగలింది. దీంతో ఒక్కసారిగా బాలిక భయపడిపోయింది. ఉపాధ్యాయులు ఆమెను వెంటనే వాహనంలో తాండూరు జిల్లాసుపత్రికి తరలించి వైద్యం చేయించారు. చికిత్స అనంతరం ఏం భయం లేదని చెప్పడంతో విద్యార్థిని తిరిగి పాఠశాలకు చేరుకుంది. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు ఆందోళన చెంది ఆమెను ఇంటికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్యం బాగానే ఉందని తెలిసింది.

హాస్టళ్లలో ఆరోగ్యం, పారిశుధ్యంపై
అవగాహన కల్పించాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): వసతి గృహాల్లో విద్యార్థులకు ఆరోగ్యం, విద్య, న్యూట్రీషన్, పారిశుధ్యం, డ్రగ్స్ నివారణలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమాధికారులు, గురుకులాల ఆర్సీవోలు, డీసీవోలు, స్పెషల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం గురుకులాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం అందిస్తోందన్నారు. ఈ విషయంలో పొరపాట్లకు తావు లేకుండా హాస్టళ్ల నిర్వహణను వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది బాధ్యతతో చూసుకోవాలన్నారు. తరగతి గదుల నిర్వహణ, నూతన విద్యా విధానం ద్వారా సాంకేతిక విద్యా బోధన, ప్రతీ సబ్జెక్టుపై శ్రద్ధ చూపాల్సిన అవసరముందన్నారు. షెడ్యూల్ ప్రకారం ఆర్‌బీఎస్‌కే బృందాల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ పక్కాగా రూపొందించించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన కూరగాయలు, ఆహార పదార్థాలను అందించాలన్నారు. రాత్రి వేళల్లో విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు హాస్టళ్లను నిత్యం తనిఖీ చేయాలని సూచించారు. వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ అధికారులు రామారావు, రామేశ్వరీదేవి, కేశురామ్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

అర్జీదారుల నమ్మకాన్ని నిలబెట్టాలి


అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి

మేడ్చల్(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రాధికగుప్తా అధికారులను ఆదేశించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి కలెక్టరేట్‌లో ఆమె అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిపి ప్రజావాణిలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి 109 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అధికారులతో అన్నారు. అలాగే తిరస్కరణకు గురయ్యే దరఖాస్తుల గురించి తిరస్కరించేందుకు గల కారణాలను తప్పక తెలియజేయాలన్నారు. దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో హరిప్రియ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదల ఆత్మగౌరవ పెంపే ప్రభుత్వ ధ్యేయం


ఆర్టీసీ బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఆమనగల్లు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో ప్రతీ పేద కుటుంబానికి మేలు జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. పేదలు ఆర్థికంగా బలపడి ఆత్మగౌరవంతో బతకాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నియోజకవర్గంలో సోమవారం ఎమ్మెల్యే పర్యటించారు. పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజావసర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కల్వకుర్తి డిపో నుంచి వివిధ ప్రాంతాలకు నడిపే రెండు ఆర్టీసీ బస్సు సర్వీసులను, అలాగే చెర్కూర్ రైతు వేదిక వద్ద వడ్ల కొనుగోలు కేంద్రాన్ని, వెల్దండలో మొక్కజొన్న కొనుగలు కేంద్రాన్ని ప్రారంభించారు. పలువురి ఇందిమ్మ ఇళ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. కొండకత్వ చెరువులో చేప పిల్లలను వదిలారు. గజ్జుబావి వద్ద పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నారాయణరెడ్డి మాట్లాడుతూ.. రానున్న రెండేళ్లలో అన్ని గ్రామాలు, తండాలకు బీటీ రోడ్లు వేస్తామన్నారు. కల్వకుర్తి డిపోకు ఇటీవల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పది కొత్త బస్సులను కేటాయించారని, వాటిని ప్రధాన పట్టణాలకు, ప్రముఖ పుణ్యక్షేత్రాలకు తిప్పుతామని తెలిపారు. మత్స్యకారుల, రైతుల ఆర్థికాభివృద్ధికి, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. రైతులు తమ పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర, బోనస్‌లు పొందాలన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని, ప్రభుత్వ ఆస్పత్రులను ఆధునికీకరించి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి తెలిపారు. పురాతన ఆలయాలను పునరుద్ధరిస్తామన్నామని పేర్కొన్నారు. అభివృద్ధిని అడ్డుకునే వారిని ప్రజలు క్షమించరన్నారు. కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీసింగ్, నాయకులు భృంగి ఆనంద్‌కుమార్, సంజీవ్ కుమార్, విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, భూపతిరెడ్డి, మోతీలాల్, అశోక్‌రెడ్డి, పర్వతరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే

తాండూరు రూరల్ సీఐగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

» సీఐల బదిలీ తప్పదని ముందే చెప్పిన ఆంధ్రజ్యోతి


ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

తాండూరు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డిని రెండు రోజుల క్రితం ఐజీ కార్యాలయానికి అటాచ్ చేసిన వెంటనే తాండూరు రూరల్ సీఐ నగేష్‌ను సైతం ఐజీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ పోలీసు ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఐజీ కార్యాలయంలో వెయిటింగ్‌లో ఉన్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని రూరల్ సీఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సోమవారం హడావిడిగా బాధ్యతలు చేపట్టారు. తాండూరు పోలీసుల పనితీరుపై ఉన్నతాధికారులు అసంతృప్తితో ఉన్నారని డీఎస్పీ, తాండూరు రూరల్ సీఐలపై, ఇద్దరు ఎస్ఐలపై వేటు తప్పదని ఆంధ్రజ్యోతి ఈ నెల 13నే కథనాన్ని ప్రచురించింది. అనుకున్నట్లుగానే రూరల్ సీఐ బదిలీ అయ్యారు. అంతకు ముందే డీఎస్పీ ట్రాన్స్‌ఫర్ అయ్యారు. తాండూరు అర్బన్ సీఐ సంతోష్‌కుమార్‌కు పోలీసు ఉన్నతాధికారులతో ఉన్న సంబంధాల కారణంగా ట్రాన్స్‌ఫర్ కాలేదని తెలుస్తోంది. అలాగే విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న పెద్దేముల్, బషీరాబాద్ ఎస్ఐలపైనా బదిలీ వేటు తప్పదని భావిస్తున్నారు. ఈ తరుణంలో పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ విచారణ పేరుతో ఒక వ్యక్తిని స్టేషన్‌కు రప్పించి దారుణంగా కొట్టారని ఆరోపణలు వచ్చాయి. ఆయనపై సస్పెన్షన్ వేటుపడే అవకాశం ఉందని స్థానికంగా చర్చించుకుంటున్నారు.


షాద్‌నగర్ అర్బన్: కార్తీక వన భోజనంలో మాట్లాడుతున్న ఎస్‌బీఎం శంకర్


షాబాద్: సంకేపల్లిగూడలో పూజలు చేస్తున్న భీంభరత్, తదితరులు


కొత్తూర్: శ్రీ అనంతపద్మనాభస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

ఊరూవాడ కార్తీక శోభ

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

భక్తిశ్రద్ధలతో మహిళల దీపారాధనలు

సందడిగా సామూహిక వనభోజనాలు

దీపాలు వెలిగించి మొక్కుల చెల్లింపు


షాబాద్: సరస్వతీ శిశు మందిర్‌లో చండీయాగం నిర్వహిస్తున్న వేద పండితులు

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఊరూవాడా ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో భక్తులు శైవ క్షేత్రాలకు పోటెత్తారు. సామూహిక వన భోజనాలు ఆచరించారు. ప్రత్యేక పూజల్లో భాగంగా ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద చండీ యాగాలు, సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు. పలు ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన భజన కీర్తనలు అలరించాయి. ఆలయాల్లో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, నవంబరు 7


యాచారం: నందివనపర్తిలోని ఓంకారేశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


షాద్‌నగర్ అర్బన్: రామేశ్వరంలో శివ లింగాన్ని స్పర్శ దర్శనం చేసుకుంటున్న భక్తులు


ఆమనగల్లు: పూజలు చేస్తున్న సంఘ సేవకుడు పాపిశెట్టి రాము


కడ్తాల్: కార్తీక పూజల్లో మహిళలు


ఉద్యోగాలు పొందిన మహిళలతో సుంకిరెడ్డి

ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యం

ఆమనగల్లు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): విద్య, వైద్య, ఉపాధి కల్పనే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఫౌండేషన్ ద్వారా ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించిన మహిళలు సోమవారం ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, గౌరవాధ్యక్షుడు కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలో ఇప్పటివరకు దాదాపు 300 మంది మహిళలకు ఉపాధి కల్పించినట్లు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు శేఖర్, శ్రీపతి, కల్యాణ్, తదితరులు ఉన్నారు.

1,600 క్వింటాళ్ల ధాన్యం సేకరణ

ఆమనగల్లు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రం ద్వారా రైతుల నుంచి ఇప్పటివరకు 1,600 క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించినట్లు ఆమనగల్లు ఏవో శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం ఆమనగల్లు మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతుల ఇబ్బందులను తెలుసుకున్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో సీఈవో దేవేందర్ ఏఈవోలు నిఖిత, ప్రభావతి, ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర


ధాన్యాన్ని పరిశీలిస్తున్న యాట గీతానర్సింహ

ఆమనగల్లు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీత నర్సింహ అన్నారు. సోమవారం ఆమనగల్లు మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆమనగల్లు మార్కెట్‌ను ఆదర్శంగా తీర్చి దిద్దుతామన్నారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదల కల సాకారం

కడ్తాల్: మండలంలోని మక్తమాదారంలో బాలమని రామస్వామి దంపతులకు ఇందిరమ్మ ఇంటి మంజూరుపత్రాన్ని ఏఎంసీ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ అందజేశారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాల్‌రాజ్, నాయకులు చెన్నయ్య, నారాయణ, శ్రీనివాస్, జగన్, కరీమొద్దీన్, నర్సింహ, శ్రీరాములు, వెంకటేశ్ రెడ్డి ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కడ్తాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పిప్పళ్ల లక్ష్మయ్య సోమవారం మృతి చెందాడు. లక్ష్మయ్య మృతదేహాన్ని యాట గీతానర్సింహ, కాంగ్రెస్ ఆమనగల్లు కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యనాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ చేగూరి వెంకటేశ్ ఉన్నారు.

వైన్స్‌లను జనావాసాలకు దూరంగా తరలించాలి


ఎక్సైజ్ సీఐ శేఖర్‌కు వినతిపత్రం ఇస్తున్న కేశంపేట గ్రామస్తులు

కేశంపేట, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కేశంపేట మండల కేంద్రంలో షాద్‌నగర్ రోడ్డు వైపు ఉన్న రెండు వైన్స్‌లను జనావాసాలకు దూరంగా తరలించాలని షాద్‌నగర్ ఎక్సైజ్ సీఐ శేఖర్‌కు కేశంపేట గ్రామస్తులు వినతిపత్రం అందించారు. సోమవారం షాద్‌నగర్ ఎక్సైజ్ కార్యాలయంలో ఆయనను కలిసిన గ్రామస్తులు మండల కేంద్రంలో ఉన్న కనక దుర్గ, సాయి బాలాజీ వైన్స్‌లను దూరంగా తరలించాలని కోరారు. ఇక్కడ మద్యం కొనుగోలు చేస్తున్న మందుబాబులు అక్కడే తాగి సీసాలు పారవేస్తున్నారన్నారు. మద్యం మత్తులో ఎక్కడపడితే అక్కడ మూత్ర విసర్జన చేస్తున్నారని వివరించారు. వైన్స్‌ల వద్ద వాహనాలను అడ్డగోలుగా పార్కింగ్ చేస్తున్నారని తెలిపారు. మద్యం బాబులు తరుచూ గొడవలు పడుతున్నారని, ఫూటుగా మద్యం తాగిన వారు రోడ్లపైనే పడుకుంటున్నారని వాపోయారు. దీంతో కాలనీలకు వెళ్లే మహిళలు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మల్లాంకర్ శివాజీ, అధ్యాపకుడు నక్క చంద్రశేఖర్ యాదవ్, గ్రామస్తులు శివగౌడ్, శంకరాచారి, శ్రీనివాస్ చారి, మహేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఇంత నిర్లక్ష్యమా..?

(ఐదో పేజీ తరువాయి)

ట్రాన్స్‌ఫార్మర్లున్నాయి. వాటికి ఎలాంటి రక్షణ కంచెలు లేకపోవడంతో మేత మేస్తూ వెళ్లిన రెండు పాడిపశువులు విద్యుదాఘాతంతో మృత్యువాత పడ్డాయి. రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి మరోచోట బిగించాలని రైతులు కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని చెప్పారు. మాల్‌లో ఓ ఇంటికి ఆనుకొని విద్యుత్ వైర్లున్నాయని అధికారులకు తెలిసినా వాటిని పక్కకు తొలగించ లేదు. దీంతో ఆ ఇంటి యజమాని వెంకటేష్ విద్యుదాఘాతంతో మృతిచెందాడు. దాంతో అతని ముగ్గురు కూతుళ్లు, భార్య రోడ్డునపడ్డారు. అయ్యవారిగూడలో కూడా రోడ్డు పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. యాచారం మండల కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తీగ చెట్టు అల్లుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. తాటిపర్తిలో ఇండ్లపై నుంచే ఎల్టీ వైర్లు తొలగించాలని కోరుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై అప్పటి గ్రామ సర్పంచ్ మండల సర్వసభ్య సమావేశంలో పలుమార్లు అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకోలేదు. తాటిపర్తి, మల్, మంతన్‌గౌరెల్లి, తమ్మలోనిగూడ గ్రామంలో పలుచోట్ల ఇండ్లకు ఆనుకొని ఎల్టీ వైర్లున్నాయి. చింతపట్లలో పాఠశాలకు ఆనుకొని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. చౌదర్‌పల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె ఓ పక్క కూలి ప్రమాదకరంగా మారింది. బీసీ బస్తీలో ఇండ్లకు ఆనుకొని ఎల్టీవైర్లు ఉన్నాయి. తక్కళ్లపల్లిలో రెండుచోట్ల 11కేవీ, ఎల్టీ వైర్లను తీగ చెట్లు అల్లుకున్నా తొలగించడం లేదు. ధర్మన్నగూడలో సర్వీస్ వైర్ నేలపై పడటంతో ఇటీవల శిరీష అనే మహిళ తీవ్రంగా గాయపడింది. స్తంభాలు లేకుండా కర్రలకు వైర్లు బిగించారు. అవి విరిగి సర్వీస్ వైర్ నేలపై పడి ప్రమాదానికి కారణమైంది. కర్రలపై ఉన్న సర్వీస్ వైర్లను తొలగించడంలో లైన్‌మెన్లు, హెల్పర్లు నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లకు ఫీజ్‌లు కాలిపోతే కొత్త ఫీజ్‌లు వేయాలని హెల్పర్లను, లైన్‌మెన్‌లను కోరితే దురుసుగా వ్యవహరిస్తున్నారని రైతులు చెబుతున్నారు. చిన్నతూండ్లలో పలుచోట్ల ఎల్టీ, 11కేవీ వైర్లు వదులుగా మారినా వాటిని సరిచేయడం లేదని తెలిపారు.


తక్కళ్లపల్లి వద్ద స్తంభాన్ని చుట్టేసిన కంపచెట్లు

ప్రమాదాల నివారణకు చర్యలు

విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. వైర్లకింద ఇళ్ల నిర్మాణం చేపట్టకుండా అడ్డుకుంటాం. అక్రమ కనెక్షన్లుంటే తొలగిస్తాం. ధర్మన్నగూడలో అక్రమ కనెక్షన్లు తొలగించాం. ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ పడకుండా చూస్తాం. ఎగ్జిఫ్యూజ్ కాలిపోతే రైతులు వేసుకోవద్దు. నా దృష్టికి తీసుకు వస్తే సిబ్బందితో వేయిస్తా.

- సుధీర్, యాచారం ట్రాన్స్‌కో ఏఈ

అవయవ దానంపై అవగాహన ఉండాలి

ఆమనగల్లు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): అవయవ దానంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్లు ఎం.చంద్రశేఖర్, నటరాజ్ యాదయ్య అన్నారు. మరణానంతరం నేత్ర దానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ఆమనగల్లు లయన్స్‌క్లబ్, ఎనుగొండ రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో నేత్ర వైద్యులు 45 మందికి కంటి పరీక్షలు చేసి 16 మందికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించారు. వారిని ఐఓఎల్ ఆపరేషన్ల నిమిత్తం ఎనుగొండ రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ పీఆర్‌వో ఎంఎ పాషా, ఉపాధ్యక్షుడు ఎంగళి బాలకృష్ణ, క్లబ్ సభ్యులు కొరివి వెంకటయ్య, కొండల్ రెడ్డి పాల్గొన్నారు.



శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు చంద్రశేఖర్

కిడ్నాప్, హత్య కేసులో నిందితుల అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ లక్ష్మీనారాయణ

షాద్‌నగర్‌రూరల్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కిడ్నాప్ చేసి హత్య చేసిన కేసులో నిందితులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఏసీపీ లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం వివరాలు వెల్లడించారు. ఫరూఖ్‌నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన కాగుల వెంకటయ్య(39) తన కూతురు భవానీని అదే గ్రామానికి చెందిన ఎర్ర చంద్రశేఖర్ ప్రేమించాడు. అందుకు చంద్రశేఖర్ అన్న రాజశేఖర్ సహకరించాడని కోపంతో ఈ నెల 13న షాద్‌నగర్‌లోని అయ్యప్ప కాలనీలో అద్దె ఇంట్లో ఉన్న అతడిని కిడ్నాప్ చేశారు. ఇందులో కాగుల వెంకటయ్య వెంట ఎల్లంపల్లి గ్రామానికి చెందిన పత్తి శ్రీను(35), వడ్డె నర్సింలు(40), సోమ సురేష్(36), బిజ్జు రాఘవేందర్(38), అవు శ్రీకాంత్(32), కాగుల రాములు(76), బాలానగర్ మండలం గౌతాపూర్‌కు చెందిన గణేష్ ఉన్నారు. రాత్రి 11 గంటలకు రాజశేఖర్ ఇంటికి వెళ్లి మాట్లాడాలని బలవంతంగా కారులో తీసుకుపోయారు. గణేష్ ఆరు లీటర్ల పెట్రోల్, నైలాన్ తాడు తీసుకువచ్చాడు. అనూష్ పరిశ్రమ సమీపంలో రోడ్డు పక్కన కారు నిలిపి వెంట తెచ్చుకున్న తాడుతో పత్తి శ్రీను, గణేష్ మెడకు కట్టి రెండు వైపులా లాగడంతో రాజశేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. చనిపోయిన తర్వాత కారులో నవాబ్‌పేట మండలం యన్మన్‌గండ్ల శివారులోని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి వెంట తెచ్చుకున్న పెట్రోల్ పైన పోసి నిప్పంటించారు. గణేష్ పెట్రోల్‌పోయగా పత్తి శ్రీను నిప్పు పెట్టాడు. ప్రస్తుతం గణేష్ పరారీలో ఉండగా మిగతా వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

బందోబస్తు మధ్య రాజశేఖర్ అంత్యక్రియలు

కిడ్నాప్, హత్యకు గురైన రాజశేఖర్ అంత్యక్రియలు పోలీస్ బందోబస్తు మధ్య సోమవారం మృతుడి స్వగ్రామమైన ఫరూఖ్‌నగర్ మండలం ఎల్లంపల్లిలో ముగిశాయి. ఆదివారం రాత్రి పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి వరకు అంత్యక్రియలు పూర్తి చేయాలని పోలీసులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అదే రాత్రి దళిత సంఘాలు, బీఎస్పీ నాయకులు కలెక్టర్‌తో మాట్లాడారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని కలెక్టర్ హామీ ఇవ్వడంతో సోమవారం అంత్యక్రియలు జరిపేందుకు నిర్ణయించారు. దీంతో ప్రశాంతంగా అంత్యక్రియలు ముగిసాయి. షాద్‌నగర్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, రూరల్ సీఐ శ్రీనివాస్ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

సీసీఐ నిబంధనలను సడలించాలి

(ఐదో పేజీ తరువాయి)

ఎకరానికి ఏడు క్వింటాళ్ళ పత్తిని మాత్రమే కొనుగోలు చేసే విధంగా లిమిట్ విధించింది. అది కూడా పత్తిని సాగుచేసిన వివరాలతో కూడిన ధ్రువీకరణ పత్రాన్ని ఏఈఓతో తీసుకుని, స్లాట్ బుకింగ్ చేసుకున్న పత్తిని మాత్రమే సీసీఐ కొనుగోలు చేస్తుంది. నేటి వరకు 19వేల క్వింటాళ్ళ పత్తిని సీసీఐ కొనుగోలు చేసింది. లీజుకు తీసుకున్న పత్తి జిన్నింగ్ మిల్లులను ఎల్-1, ఎల్-2, ఎల్-3 పద్ధతిలో ఓపెన్ చేస్తున్నారు. నేటి వరకు తొమ్మిది మిల్లుల్లో ఐదు మిల్లులను మాత్రమే ఓపెన్ చేశారు. మరో నాలుగు మిల్లుల్లో జిన్నింగ్‌ను ప్రారంభించలేదు. సీసీఐ నిబంధనలతో రైతులు, జిన్నింగ్ మిల్లుల యాజమానులు ఇబ్బంది పడుతూ బంద్‌కు పూనుకున్నాయి. ఎల్-1, ఎల్-2, ఎల్-3 పద్ధతిని రద్దు చేసి, లీజుకు తీసుకున్న జిన్నింగ్ మిల్లులన్నీ ఏకకాలంలో ఓపెన్ చేయాలని, ఎకరాకు ఏడు క్వింటాళ్ళ నుంచి 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. స్లాట్ బుకింగ్‌పై రైతులకు ఏఈఓలు అవగాహన కల్పిస్తూ రాష్ట్రంలో ఏ జిన్నింగ్ మిల్లులోనైనా పత్తిని విక్రయించే వెసులుబాటును కల్పించాలని యాజమానులు డిమాండ్ చేస్తున్నారు.

డిమాండ్లను అంగీకరిస్తేనే బంద్ విరమణ



తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ డిమాండ్లను అంగీకరిస్తేనే బంద్‌ను విరమిస్తాం. ఏకకాలంలో అన్ని జిన్నింగ్ మిల్లులను ఓపెన్ చేయాలి. ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాలి. స్లాట్ బుకింగ్‌పై రైతులకు అవగాహన కల్పిస్తూ, ఏ ప్రాంతంలోనైనా పత్తిని విక్రయించుకోవడానికి అవకాశం కల్పించాలి.

- యంసాని నర్సింహులు, జిన్నింగ్ మిల్లు యజమాని, షాద్‌నగర్

క్రైం కార్నర్

బైక్‌ను ఢీకొట్టిన స్కూల్ బస్ : ఒకరి మృతి

కందుకూరు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచే సుకుంది. సీఐ సీతారం తెలిపిన వివరాల ప్రకారం.. కేశంపేట మండలం భైరఖాన్‌పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి నారాయణ(50) దన్నడి శేఖర్(48) కలిసి బైక్‌పై సోమవారం ఉదయం మండల కేంద్రానికి వచ్చారు. సాయంత్రం పని ముగించుకొని తిరిగి అదే గ్రామానికి బైక్‌పై వెళ్తుండగా మండలంలోని జైత్వారం గ్రామం దాటుతుండగా ఎదురుగా వస్తున్న స్కూల్ బస్సు అతి వేగంగా వచ్చి బైక్‌ను బలంగా ఢీ కొట్టడంతో బైక్‌పై ఉన్న నారాయణ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై ఉన్న మరో వ్యక్తి శేఖర్‌కు తీవ్రగాయాలు కావడంతో శంషాబాద్‌లోని ప్రవేట్ ఆస్పత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి..



శంషాబాద్ రూరల్, నవంబర్ 17(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం ఆర్జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసకుంది. సీఐ బాల్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపల్ పరిధిలోని కోత్వాల్‌గూడ సమీపంలోని ఎకో పార్క్ వద్ద 30 నుంచి 35 ఏళ్ల మధ్య వయసుగల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నాడమే సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అతడి ఒంటిపై ఎలాంటి గాయలు లేవని, చేతికి సెలెన్ ఎక్కించిన బ్యాండెజ్ ఉందని తెలిపారు. ఏదైన అనారోగ్య సమస్యతో మృతి చెందాడా? లేక చలికి తట్టుకోలేక మృతి చెందాడా? అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. అతడి ఒంటిపై పర్పుల్ కలర్ నిక్కర్, లైట్‌క్రీమ్, వైట్ కలర్ చెక్స్ షర్ట్ ఉందని చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు. ఎవరైనా గుర్తిస్తే ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

అటెన్షన్ డైవర్షన్ కేసులో నిందితుడి అరెస్టు


నిందితుడు రాకేశ్

శంషాబాద్ రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్‌లోని ఆర్జీఐ విమానాశ్రయ పోలీసులు అటెన్షన్ డైవర్షన్ కేసును గుర్తించి నిందితుడిని అరెస్టు చేశారు. సీఐ బాల్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని ఆటోనగర్, ఎల్బీనగర్ అడ్డాలో శంషాబాద్ మండలంలోని పెద్దషాపూర్ గ్రామానికి చెందిన రాకేశ్ అలియాస్ రాజు ఈ నెల 12న శంషాబాద్‌లోని న్యూ హుండా కాలనీలో అవసరమైన ఒక లారీ ఇసుకను అడిగాడు. దీంతో ఇసుక యజమాని తన డ్రైవర్ రమేశ్‌ను హుండా కాలనీకి ఇసుక లోడ్‌ను పంపించాడు. శంషాబాద్‌కు వచ్చిన తర్వాత రాకేశ్ అలియాస్ రాజు తాను అందుబాటులో లేనని మరో వ్యక్తిని పంపించాడు. రాకేశ్ పంపించిన వ్యక్తి శంషాబాద్‌లోని రాళ్లగూడ వద్ద ఉన్న తిరుమల తూకం వంతెన వద్ద ఇసుక తూకం వేసిన తర్వాత అక్కడి నుంచి డ్రైవర్ రమేశ్ హుండా కాలనీకి వెళ్లి ఇసుకను దించాడు. ఆ తర్వాత రాకేశ్ తాను వస్తున్నానని, 10 నిమిషాల్లో ఇసుకకు రూ.91,000 చెల్లిస్తానని తెలిపాడు. కానీ, డబ్బులు చెల్లించకుండా పారిపోయాడు. తర్వాత ఇసుక యజమాని ఫోన్ చేయగా స్పందించకపోవడంతో ఆర్జీఐ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాంకేతిక ఆధారాలను సేకరించి సోమవారం నిందితుడు రాకేశ్‌ను అరెస్టు చేశారు.

కుటుంబ కలహాలతో భర్తను చంపిన భార్య

ఆదిభట్ల, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో భార్యను భర్త చంపిన ఘటన ఆదిభట్ల పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. సీఐ రవికుమార్ వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్‌కు చెందిన కవిత అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన వీరేశ్ 9 నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. బ్రాహ్మణపల్లిలోని రాజీవ్‌గృహకల్పలో నివాసం ఉంటున్నారు. కాగా, మద్యానికి బానిసైన వీరేశ్ తన భార్యతో తరచూ గొడవ పడుతుండేవాడు. సోమవారం ఉదయం కవిత తన భర్తతో గొడవ పడి సిమెంట్ ఇటుకతో ఛాతి మీద కొట్టింది. దీంతో గాయపడిన వీరేశ్‌ను అంబులెన్స్‌లో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్‌తోనే సొంతింటి కల సాకారం


ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న భీంభరత్

శంకర్‌పల్లి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌తోనే పేదోడి సొంతింటి కల సాకారం అవుతుందని పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. సోమవారం శంకర్‌పల్లి మండంలోని చందిప్ప గ్రామంలో మొగులయ్య, లక్ష్మి దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి నిరంతరం పని చేస్తుందని, ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, నాయకులు షేర్ అనంతరెడ్డి, శంకర్, బద్దం కృష్ణారెడ్డి, శ్రీనాథ్, శివ, ప్రశాంత్‌రెడ్డి, ఈశ్వర్, శంకర్ ఉన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ


ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఏఎంసీ డైరెక్టర్ కరుణాకర్

కేశంపేట, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు భూమిపూజ చేశారు. గ్రామానికి చెందిన పెబ్బె గాయత్రి, జహీరబేగంకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు షాద్‌నగర్ ఏఎంసీ డైరెక్టర్ కరుణాకర్, పల్లె బాలీశ్వర్ ముగ్గుపోసి భూమిపూజ చేశారు. ఇందిరమ్మ ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శివకుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు త్రిప్పిశెట్టి సుదర్శన్, మల్లేశ్‌గౌడ్, వట్టిల లింగం, ఏర్పుల లింగం, తుమ్మల గోపాల్, పంచాయతీ కార్యదర్శి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

స్లాబ్ పనులకు పూజలు

చౌదరిగూడ, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని జిల్లేడ్, లచ్చంపేట, గుర్రంపల్లి గ్రామాల్లో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ నిర్మాణాలకు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, నాయకులు ఆంజనేయులు, చంద్రబాబు, నీలయ్య, రామకృష్ణ, నాగేందర్, బుచ్చయ్య, ఏలేశ్వర్, సత్తయ్య, మల్లయ్య పాల్గొన్నారు.